మహిళా దినోత్సవం..
మాతృమూర్తులకు పాదపూజ

తిరుమలగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లు శుక్రవారం వారి తల్లులకు పాదపూజ చేశారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

పంక్చర్ షాపు నిర్వహిస్తూ..

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామా నికి చెందిన బత్తిని పుష్ప పంక్చర్ షాపు నడుపుతూ మగ వారికి దీటుగా పనిచేస్తోంది. పుష్ప భర్త యాకయ్య వృత్తి రీత్యా తాటిచెట్లు ఎక్కి కల్లు గీస్తున్నాడు. పుష్ప కూడా పం క్చర్ షాపు నిర్వహిస్తూ భర్తకు చేదోడు వాదోడుగా నిలుస్తోంది. మహిళ అయినప్పటికీ గత 25 సంవత్స రాలుగా పంక్చర్ షాపు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, లారీలు, పెద్ద వాహనాల టైర్లు సైతం సొంతంగానే ఇప్పి పంక్చర్ చేస్తూ పురుషుల కంటే తానేమీ తక్కువ కాదని నిరూపిస్తోంది.


వెలిశాల ఎక్స్ రోడ్డులో పంక్చర్ షాపు నడుపుతున్న పుష్ప

క్లుప్తంగా

పండుగ ఏర్పాట్ల పరిశీలన

నాగారం : నాగారం మండల కేంద్రంలో ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించే లింగమం తుల స్వామి పండుగ ఏర్పాట్లును మాజీ మం త్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగ దీష్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని అం బయ్యగౌడ్, కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరం జీవి, కన్నెబోయిన మల్లేష్, కన్నెబోయిన కుమార్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

టీసీసీ ఫలితాలు విడుదల

సూర్యాపేటటౌన్ : జనవరిలో జరిగిన టీసీసీ (టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు)లో డ్రాయింగ్, టైల రింగ్ లోయర్, హైయర్ పరీక్ష ఫలితాలు విడు దలైనట్లు డీఈఓ అశోక్ శుక్రవారం తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్‌లో ఫలితాలు, మార్కుల వివరాలు చూసుకోవచ్చని పేర్కొన్నారు. త్వర లోనే మెమోలు వస్తాయని తెలిపారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కేం ద్రంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ హరి ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ ఉన్నారు.
తుంగతుర్తి : పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బోయిన లింగయ్య అన్నారు. శుక్రవారం మం డల కేంద్రంలోని శ్రీవిద్యా భారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు.

దేశానికి యువత కీలకం

సూర్యాపేటటౌన్: దేశ భవిష్యత్ రూపొందించ డంలో యువత పాత్ర కీలకమని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు, నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ప్రవీణ్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో 2025 యూత్ పార్లమెంట్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా యువతకు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం లభిస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి లో 150 మందిని ఎంపిక చేసి పోటీలు నిర్వ హించి రాష్ట్రస్థాయికి 10 మందిని ఎంపిక చేయ నున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేట మార్కెట్ చైర్మన్‌గా కొప్పుల వేణారెడ్డి


కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్


గట్టు శ్రీనివాస్, వైస్ చైర్మన్

భానుపురి : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పీసీసీ మెంబర్, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి నియా మకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీని నియమిస్తూ జీఓ జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్, సభ్యులుగా ధరావత్ వీరన్ననాయక్, దాసరి తిరుమలరావు, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చి పాల వెంకన్న, గోపగాని పెదవెంకన్న, ఎం .దామోదర్‌రెడ్డి, అర్తి కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నర్సింహచారి, షేక్ అబ్దుల్‌కరీం, ఉప్పల సత్యనారాయణ, మాద్దుల నవీన్‌కుమా ర్‌లను నియమించింది. వీరితో పాటు పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, సూర్యాపేట అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చ ర్, సూర్యాపేట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ సభ్యులుగా ఉండనున్నారు.

మహిళలకు ఘన సన్మానం


సూర్యాపేటటౌన్ : బహుమతులు అందుకున్న విద్యార్థినులు


తిరుమలగిరి పాఠశాలలో మహిళలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


కలెక్టరేట్‌లో సఖి సెంటర్ సీడబ్ల్యూ భవానిని సన్మానిస్తున్న కలెక్టర్, తదితరులు


తుంగతుర్తిలోని ప్రాథమిక పాఠశాలలో ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు


నాగారం : పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో మహిళా టీచర్లను సన్మానిస్తున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీ రింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా పాటలు, డ్యాన్స్, స్పీచ్ విభాగాలలో పోటీ లు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ ముత్యాల రాజు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ సంద ర్భంగా కళాశాల చైర్మన్ గంగాధర్, సెక్రటరీ సత్యేంద ర్‌లు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో తుంగతుర్తి ఏఈ విద్యాధరి, టేకుమట్ల జెడ్పీహెచ్‌ఎస్ సైన్స్ టీచర్ సలేహబేగం, శివప్రసాద్, పి.దీప, సరిత, ఎ.స్వాతి తదితరులు పాల్గొన్నారు.
తిరుమలగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి తహసీల్దార్ కార్యా లయంలో మహిళా ఉద్యోగులను మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో మహిళా టీచర్లను, విద్యార్థుల తల్లులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, సర్వేయర్ జోసఫ్, ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, ప్రధానోపాధ్యా యుడు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు సీహె చ్.కవిత, డి.సౌమ్యాబాయి, కె.సత్యనారాయణరెడ్డి, వెంకటరామనర్సయ్య, టి.గిరి పాల్గొన్నారు.
అర్వపల్లి: తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్, అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలల్లో శుక్రవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. తిమ్మాపురం జెడ్పీహెచ్ ఎస్‌లో మహిళా ఉపాధ్యాయులు సబియా సుల్తానా, మాధవి, రెహనాబేగం, లలితకుమారి, స్కావెంజర్ ఇందిరమ్మలను మండల నోడల్ అధికారి, హెచ్‌ఎం కుంభం ప్రభాకర్, ఉపాధ్యాయులు సన్మానించారు. అర్వపల్లి విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో మహిళా ఉపా ధ్యాయులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠ శాల మేనేజర్ పులిజాల వేణుగోపాల్‌రావు, హెచ్ ఎం అనంతోజు వీరాచారి, ఉపాధ్యాయులు పులిజాల అనిత, అనంతోజు హర్షిని, నస్రీన్, శ్రావ్య, స్వాతి, పుష్ప, అనిత, సంధ్య, శ్రావణి పాల్గొన్నారు.
తుంగతుర్తి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల మాతృమూర్తు లకు, మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదా నం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు రఘుపతి, ఉపాధ్యాయులు సీహెచ్ కళమ్మ, గురువయ్య, సూర్యప్రకాష్, శ్రీరాములు, సుధాకర్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సరిత, రామతార, విద్యా ర్థుల మాతృమూర్తులు శోభ, శ్రావణి, శారద, అనూష, భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
నాగారం : మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయురా లు ఆనంద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని వర్ధమానుకోట ఆవా సం పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వర్దెల్లి మల్లయ్య, అనిత, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న తహసీల్దార్


అర్వపల్లి : తిమ్మాపురంలో టీచర్లను సన్మానిస్తున్న నోడల్ అధికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు


అర్వపల్లి విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు

పురుషాధిపత్య భావజాలం నిర్మూలించాలి

నాగారం : పురుషాధిపత్య భావజాలాన్ని నిర్మూలిం చాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) తుంగతుర్తి డివిజన్ నాయకురాలు పేర్ల మల్లమ్మ అన్నారు. శుక్రవారం పసునూర్ గ్రామంలో నిర్వ హించిన శ్రామిక మహిళా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. పురుషాధిపత్య భావజాలం అన్ని రం గాల్లోని మహిళలపై కొనసాగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసి బాలికలను గర్భంలోనే అం తం చేస్తున్నారని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగని నవ సమాజాన్ని నిర్మించుకునే దిశగా పోరా టాలు కొనసాగిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగే మహి ళల ప్రదర్శన, సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు వేర్పుల కమ లమ్మ, వెంకటమ్మ, వేర్పుల ఉప్పలమ్మ, ఎస్‌కే రజి యా, ఎస్‌కే యాకూబి, మద్దెల పద్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పేర్ల మల్లమ్మ

విద్యతోపాటు హక్కులను తెలుసుకోవాలి

చివ్వెంల(సూర్యాపేట): విద్యార్థులు విద్య తోపాటు, హక్కుల గురించి తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భం గా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిర్బంధ విద్య, బాల కార్మిక వ్యవ స్థపై విద్యార్థులకు వివరించారు. అదే విధంగా సెల్‌ఫోన్ వినియోగంపై కలిగే ఇబ్బందులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులతో వీడియో కాల్స్ మాట్లాడొద్దని సూచించారు. డీఎల్‌ఎస్‌ఏ ద్వారా మహిళలకు ఉచిత న్యాయసహాయం, సల హాలు అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దు వెంకటర త్నం, బట్టిపల్లి ప్రవీణ్ కమార్, పెండెం వాణి, న్యాయవాదులు తల్లమల్ల హస్సేన్, గూడూరు శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ సునీల, వైస్ ప్రిన్సిపాల్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

నేడు లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండా సమీపంలో ఉన్న లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రి న్సిపాల్ ఫాదర్ సునీల్ కోరారు. శుక్రవారం కమిటీ సభ్యులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం నిర్వహించే వేడుకలకు 1975 నుంచి 2025 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు హాజరుకాను న్నట్లు చెప్పారు. వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తూ విదేశాల్లో స్థిరపడిన వారు సైతం వేడుకల్లో పాల్గొ నేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. దాదాపు 3,000 మంది పూర్వ విద్యార్థులు హాజరవు తున్నారని, ఆ మేరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశా మని తెలిపారు. సమావేశంలో కోర్ కమిటీ అధ్య క్షుడు ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, రాచర్ల కమలాకర్, వజ్రయ్య పాల్గొన్నారు.


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

పంటలు ఎండుతున్నా పట్టించుకోని ప్రభుత్వం


సూర్యాపేట- దంతాలపల్లి రహదారిపై రాస్తారోకో చేస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లలో నీరు లేక, ఎస్సారెస్పీ జలాలు రాక వరి పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తోందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరోపించారు. రైతులకు ఎస్సారెస్పీ నీరు అందించి పంటపొలాలు కాపాడాలని శుక్ర వారం సూర్యాపేట- దంతాలపల్లి రహదారిపై మం డల పరిధిలోని నంద్యాలగూడెం స్టేజీ వద్ద రైతు సం ఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి కనీసం సాగునీరు అందించలేకపోతుం దన్నారు. రైతులు చేతికొచ్చే పంటను తప్పని పరిస్థి తుల్లో పశువులకు మేతగా వాడుతున్నారని, ఇప్ప టికైనా నీటిని విడుదల చేసి పొలాలను కాపాడాల న్నారు. ఇప్పటికే వందల ఎకరాల్లో పంట ఎండిపో యిందని, ఎండిపోయిన పొలాలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, జిల్లా నాయకు లు ఆవిరి అప్పయ్య, గుండు చిన్న లింగయ్య, రాచ కొండ సైదులు, మూల విజయరెడ్డి, గుండు వెం కన్న, రమేష్, కేశపోయిన మల్లయ్య, రామయ్య, ముదిరెడ్డి జాన్ రెడ్డి, కంచర్ల ఉపేందర్‌రెడ్డి, గుగు లోతు నాగు, బానోతు లింగయ్య, ఉప్పుల గుర వయ్య, నంద్యాల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

సూర్యాపేట : అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వార్డు రాయినిగూడెంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ నేటికీ అమలు కాలేదని తెలిపారు. ప్రభుత్వం తక్ష ణమే ప్రజా సమస్యలను పరిష్కరించకుంటే ఉద్య మాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, జిల్లా కోశాధికారి మేకనబోయిన సైదమ్మ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, రైతు సంఘం ఉపాధ్యక్షురాలు కొప్పుల రజిత, ఐద్వా నాయకురాలు గంగమ్మ, మల్లమ్మ, వెంకటమ్మ, కవిత, మంజుల, స్వాతి పాల్గొన్నారు.


బాలెంలలో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

క్షయ నిర్ధారణ పరీక్షలు

సూర్యాపేట : క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయా లని సామాజిక ఆరోగ్య అధికారి ధనమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాలెంల గ్రామం లో నిక్షయ్ శివర్ క్యాంపు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడారు. నిక్షయ్ శివర్ కార్యక్ర మంలో భాగంగా క్షయ వ్యాధి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు నెలలపాటు ఉచితంగా అందించే మందులను వాడి నట్లయితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సైదమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్‌రెడ్డి, రమణ, మణి రత్నం, నాగలక్ష్మి, సుష్మ, హేమలత పాల్గొన్నారు.

నిధులు మంజూరు

నాగారం : నాగారం సంతలో విద్యుత్ దీపాలు, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మండల కాం గ్రెస్ నాయకులు ఇటీవల హైదరాబాద్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అం దించారు. ఎంపీ స్పందించి విద్యుత్ దీపాలకు రూ.లక్ష, తాగునీటి ఏర్పాటుకు రూ.4లక్షలు మం జూరు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు.

గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న జీపీ కార్మికులు, నాయకులు

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్ప స్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదు ట రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకు అందజే శారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీని వాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


సూర్యాపేటటౌన్ : పిల్లలమర్రి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


నాగారం : ప్రాథమిక పాఠశాలలో..


నూతనకల్ : చిల్పకుంట్లలో..


నూతనకల్ : ప్రాథమిక పాఠశాలలో..

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట మండలం పిల్లలమ ర్రి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.రాములు, ఏఏపీ సీ చైర్మన్ ఎల్.అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
పెన్‌పహాడ్ : మండల పరిధిలోని యల్లప్పకుంట తం డా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కన కబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సం ద్యాల వినోద్ బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
నాగారం : నాగారం మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాలలో, శాంతినగర్ గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపా లన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్య క్రమంలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, హెచ్‌ఎం రాందాస్‌నాయక్, వర్దెల్లి శైలజ, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.
నూతనకల్ : నూతనకల్‌లోని ప్రాథమిక పాఠశాల, యడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాల, చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.
తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రా థమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు మౌనిక, వర్ష పాల్గొన్నారు.


నాగారం : శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో..


పెన్‌పహాడ్ : యల్లప్పకుంట తండాలో..


తుంగతుర్తి : ఎస్సీ కాలనీ పాఠశాలలో..

పనులు పూర్తి చేయించాలని వినతి

అర్వపల్లి : కొమ్మాల గ్రామపంచాయతీలో అసంపూ ర్తిగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయిం చాలని శుక్రవారం జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను హైదరాబాద్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామం తోపాటు మేడిబావితండా, మర్రిబావితండాలలో నిలిచిపోయిన పల్లె దవాఖాన, సీసీరోడ్లు, బీటీ రోడ్లు, మురుగు కాల్వలు, అంగన్‌వాడీ భవనాల పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : దిర్శనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మ తుల వల్ల మధ్యాహ్నం 3గంటల నుంచి సాయం త్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివే స్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెం దిన తాటిపాముల జలేందర్ తిరుమలగిరి వ్యవ

సంక్షిప్త సమాచారం

సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపిక కావడం తో శుక్రవారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వ ర్లుగౌడ్, మాదగాని విక్రం, సైదుల కిరణ్, శ్రీకాంత్, సత్తయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ సేవలు అభినందనీయం

పెన్‌పహాడ్ : విద్యార్థులకు ఎస్‌బీఐ అన్నారం బ్యాం క్ అందించే సేవలు అభినందనీయమని ప్రధా నోపాధ్యాయుడు పిండిగ నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దోసప హాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌బీఐ మేనేజర్ పతంజలి, మాజీ ఎంపీటీసీ గద్దల నాగరాజు సహ కారంతో సీఎస్‌పీ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా 15మంది విద్యార్థులకు జీరో అకౌంట్లు తీయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వీఎల్ఈ గునగంటి సైదు లు, సీఎస్‌పీ గద్దల భవాని పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అర్వపల్లి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్‌నాయక్ అన్నారు. అర్వపల్లి పీహెచ్‌సీలో శుక్రవారం జరిగిన గర్భిణుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గర్భి ణులు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పొం దాలని కోరారు. సాధారణ కాన్పుల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం. బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ బోడ సునీత, ఎల్‌టీ చొక్కయ్య, గర్భిణులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

ఆత్మకూర్ (ఎస్) : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న బొప్పారం గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ శుక్రవారం ఎంపీడీఓ హసిం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రోజుల తరబడి గ్రామానికి రావడం లేదని, ఎండా కాలంలో తీవ్ర నీటి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమ యంలో, ఇందిరమ్మ ఇళ్ల డేటాని అప్లోడ్ చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. పం చాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని కోరారు.